వేటపైతాంగం

చెరకుపై-పొలుడు

శ్రీ గుమ్మలూరు సత్యనారాయణ

ఈమధ్య తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా శ్రీ కర్వాయ మంగరుప్యాక్టరీదిగువనున్న చెరకు తోటలకు పొలుడుపురుగుపట్టి ఎక్కువ నష్టము కలిగిస్తున్నదని,తలలోని పేనుకంటె చిన్నదిగా ఉండి కాళ్ళు లేకపోయినా కబంధ హస్తాలుమా మాత్రం కలిగి చెరకు రసాన్ని పీల్చి పాడు చేస్తూ ఉన్నదని, విన్నాము. ఈ పురుగుని నాశము చేయడానికే శాస్త్రజ్ఞులు, ఫ్యాక్టరీవారు పెద్ద యెత్తున పోరాడుతున్నారు. ఈ చిన్న పురుగుకి సంఖ్యాబలమేకాక, ప్రకృతి ప్రసాదించిన వరము ఒకటుంది. ఏ తవన్నుచేసి, ఏ దేవుని కొలవితే వాటి కీవరం వచ్చిందో తెలియదు.వాడిగల పీల్చుడు గొట్టాలు ఈ పురుగుకి ఉన్నాయి. వాటిని చెరకు గడలోనికి గ్రుచ్చి రసాన్ని పీల్చుకొంటాయి. వాటి కార్యకలాపాలకు భంగం రాకుండా, శత్రు చర్యలనుండి రక్షణ పొందడానికి, వాటి శరీరంపైనే గట్టి పెంకు వంటి కవచాన్ని ఏర్పరుచుకుంటాయి. అంతే కాదు, అకు తొడిమలసందులో నివాసమేర్పరుచుకొంటాయి. దాని ఆడుగున ఉండి, పీల్చిన చెరుకు రసంతో పెరుగుతూ,చిన్నచిన్నపిల్లలిస్తాయి. సాధారణంగా పురుగులు గ్రుడ్లను పెడతాయి. కాని ఈ పురుగులు ప్రత్యేక వంశానికి చెందినవి, జంతువులు, మానవులు బిడ్డలను కన్నట్లే ఇవి కూడా వజీవంతో కాళ్లు చేతులు ఆడుతూండే చిన్న పిల్లలను కంటాయి. ఒక్కొక్కసారి 400 వరకు ఈ పిల్లలు పుడతాయి. పుట్టిన తర్వాత రెండు మూడు వారాలవరకు ఇవి కొద్దిగా చెరకు గడపై తిరుగుతూ కణువుల వద్ద ఆకుల సందులో స్థావరమేర్పరుచుకొంటాయి. ఇవి మొదటి దేత వసవు,తర్వాత తర్వాత బూడిదరంగు, పిదప మట్టిరంగులో తిమారి ఎదుగుతూ ఉంటాయి. ఈ అవస్థలో ఆడ పురుగులకు కాళ్లు రాలిపోయి, కదలలేవు. వాటిపై పెంకు పొరను ఏర్పాటు చేసుకొన ప్రారంభిస్తాయి. ఇంతా చేస్తే ఈ పొడుపు పురుగుల జీవితమంతా 40—50 రోజులు ఏడాదిలో 8—9 జన్మలతో, సంతతి విపరీతంగా తంగా వృద్ధి అవుతుంది. కనుక చెరకు తోటలు కలవారు ఒక్క యేడాది తోటలో వీటిని అత్రద్ధ చేస్తే, వచ్చే యేడాదికి ఈ చిన్న పురుగుల సంఖ్య లక్షలు—కోట్లకు పెరిగి అప్పుడు గోరుతో మోటవలసిన దానికి గొడ్డలితో కొట్టవలసి వస్తుంది.

ఈ పురుగుల వల్ల చెరకు రసము తగ్గిపోయి, నాణ్యత గోల్పోతుంది. చెరకులు ఎండి చచ్చినందున, చివరకు దిగుబడి ఎకరాకు 5—6 టన్నులు కూడా తగ్గుతుంది. కనుక బెల్లము వండేవారికి నాణ్యమైన పాకమురాదు. బెల్లపు దిగుబడి కూడా తక్కువ. చెరకు దిగుబడి తగ్గినందున ఫ్యాక్టరీలకు చెరకుని అమ్మే రైతులకు రాబడి తక్కువ. ఫ్యాక్టరీలలో చక్కెర దిగుబడి తగ్గినందున పరిశ్రమకు నష్టము. ఎటు జూచినా, చెరకు వ్యవసాయమూ, చక్కెర పరిశ్రమా రెండూ నష్టపోతాయి. దీనికి గల కారణము, తరచుగా మన దృష్టి తప్పిపోయి, దొంగదాటుగా నష్టము కల్గించే పొలుడు పురుగన్నమాట.

ఈ పొలుడు పురుగు ఉత్తర హిందూస్థానంలో 70సం. వెనుక తొలిసారిగా కనుగొన్నామని శాస్త్రకారులంటారు. 1940 నాటికి దక్షిణ భారతావనిలో ప్రవేశం. కోయంబత్తూరులోని చెరకు పరిశోధన స్థానాని నానా దేశాలనుండి ప్రాంతాలనుండి చెరకు రకాలు, వాటి సంకర విధానంలో ఉపయోగించే రెల్లు గడ్డి జాతులు వస్తూనే ఉంటాయి. ఉత్తరాది నుండి వచ్చిన గడి జాతి మొక్కలతో టిక్కెట్లులేని ప్రయాణికునిగా పొలుడు పురుగులు వచ్చి ఉంటాయి. తమిళనాడులో తిరుచిరపల్లి, తంజావూరు, మధుర జిల్లాలలో వ్యాప్తితర్వాత మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రఖ్యాత ప్రయాణికులుగా ప్రవేశించి, అక్కడి చక్కెర ఫ్యాక్టరీలకు, రైతులకు విపరీత నష్టం కల్గించాయి.

అయితే దీని ఆటకట్టే విధానం లేదా? లేకేమి. ఉంది.

పట్టుకొని వది ఆడుగులు మించి నడువలేని పొలుడు పురుగులు ఇన్ని దేశాలకు వ్యాపించాయంటే — అయా రాష్ట్రాలకు ప్రాంతాలకు వచ్చే చెరకు విత్తనములతోటే వచ్చాయని గ్రహించగలము. పురుగు పట్టిన తోటలలో పని చేసే వచ్చేకూలీలకు, రైతులకు శరీరాలకు అంటుకొనిగాని, బెల్లపు దిమ్మలకు చుట్టే చిత్తవెత్తలో ఉండి గాని వేరొక స్థలానికి మోసుకొని పోబడినందున ఇంకొక స్థావరం ఏర్పడుతున్నట్లు.

అందుచేత చెరకుతోటల పెంచేవారు మూడు దశలలో నివారణచర్యలు పాటించాలి.

1. మొట్టమొదట విత్తనము తెచ్చుకొనే లప్పుడు, ఆరోగ్యంగా ఉన్న తోటనుండే తెచ్చుకోవాలి. నమ్మకముండేట్లు ఎవరికి కావలసినంత విత్తనపు తోటను వారే సెంచుకొనడం ఉత్తమము. విత్తనపు తోటకు ఉపయోగించే ముచ్చెలను వేడినీళ్లలో కొంతసేపుంచి మందు నీళ్లలో ముంచి శుద్ధి చేయించుకోవాలి. ఫ్యాక్టరీల వద్ద ఈ యేర్పాట్లుంటాయి. తోటలను నాటేముందు విత్తనాన్ని మలాథియాన్ 0.1 పి ద్రావణములో ముంచాలి. ఒక ఎకరా తోటకు నాటే ముచ్చెలను శుద్ధి చేయడానికి 200 మిల్లిలీటర్ల మందు 100 లీటర్ల నీటిలో కలిపితే చాలును.

2. నాటిన మూడు నాలుగు నెలలకు బోడుమట్టు తొలిసారిగా తోట చుట్టు అన్న మాట — చుట్టే ముందు ఆచుగున ఉన్న ఆకులను వలిచి, గడలపై బాగా రోగారు నెం. ఇ. డి. గాని అదే అవుషధశక్తిగల ఇతర కంపెనీ మందలుగాని చిమ్మాలి. ఆకు తొడిమల సందులలోనే పురుగులు దిగాడిగి ఉంటాయి. గనుక ఆకులను తీసి ముందు చల్లకపోతే లాభం ఉండదు. ఈ పనికి కొంత వ్యయం అవుతుంది. కాని చక్కెర ఫ్యాక్టరీగాని, చెరకు అభివృద్ధి మండలిగాని కొంత ఖర్చు భరించవచ్చును.

3. చెరకు తోటలను కొట్టిన తర్వాత ఒక కార్యక్రమం కూడ ఎక్కువ ఉంటారు. దీనికై ప్రభుత్వం కూడ ఈ మధ్య చట్టం అమలు పరచిన సంగతి రైతులు వినే ఉంటారు. తోటను కొట్టిన వెంటనే, మొళ్లపై చెత్తవేసి తగులబెటాలి. తర్వాత కాల్చి తోటగా ఉంచిన మొళ్లనుండి మొక్కలు రాగానే గాని, అంతకు పూర్వము గాని ఒకసారి రోగారువంటి మంద చల్లాలి.

ప్రధానంగా ఈ మూడు దశలలోనూ సంపూర్ణ చర్యలు తీసుకొంటే పొలుడు పురుగు బాధ తప్పుతుంది. లేకపోతే అటు రైతాంగాని , ఇటు పరిశ్రమ దారుల బాధ తప్పదు.

పెండ్లి ఖర్చులు

జపాన్‌లో పెండ్లిఖర్చులు అంతకంతకూ పెరిగిపోతున్నాయట. ముఖ్యంగా సంపన్న కుటుంబికులలో ఇళ్లలో పెండ్లి జరిగితే ఇంక చెప్పక్కర్లేదుట. నూతన వధూవరులు ఈ ఖర్చులన్నీ భరించలేక విదేశాలకెళ్లి పెళ్లిళ్లు చేసుకోవటం ప్రారంభించారట. ఇదంతా గమనించిన కొంతమంది ఒ సంస్థను ఏర్పాటు చేశారు. వీళ్లు ఒక వివాహాన్ని అద్దెకు తీసుకొని కాబోయే వధూవరుల్ని ఫ్రాన్స్ తీసుకువెళతారు. వాళ్లు అక్కడ పెళ్లిచేసుకున్నాక ఒకటి రెండు రోజులు హనీమూన్. ఆ తరువాత వారందరినీ తిరిగి జపాన్ తీసుకువచ్చి స్వదేశానికి పంపిస్తారట. దీనికంతటికీ అయ్యేఖర్చుజపాన్‌లో పెళ్లిచేసుకునేదానికన్నా తక్కువేనట.

విష చక్రం

(మినీ కథ)

శ్రీ దోనేపూడి రాజారావు

హైవాటల్ కోషియానిక్ రిసెప్షన్ కౌంటర్. కౌంటరులో రిసెప్షనిస్టు చలం కూర్చొని ఉన్నాడు. వచ్చే పొయ్యే టూరిస్టులను చనువుగానవ్వుతూపలకరిస్తున్నాడు.

వో అమెరికన్ వృద్ధవారి తన రూమ్ నుంచి బయటకు వెళుతూ చలం వద్దకు వచ్చింది.

"గుడ్‌మార్నింగ్ మాడమ్. హోప్ యు ఎనైజ్‌స్లీప్. రాత్రిబాగా నిద్ర పట్టిందా" నవ్వులు చిందిస్తూ కుశల ప్రశ్నలు వేశాడు చలం.

"నిద్రా!మైడియర్ బాయ్. నేను నిద్ర పోయి 8 ఇయర్స్ అయింది" అంటూజవాబిచ్చింది.

"ఎనిమిదేళ్లెందుకనివై ?" ఆశ్చర్యంగా అడిగాడు చలం.

"వై (ఏమిటి బాయ్) బిగినింగ్ లో స్లీపింగ్ పిల్స్ వేసుకోవేదాన్ని. ఆనెక్స్‌ట్ ఇయర్ ఇన్‌జక్షన్స్‌మొదలు పెట్టా. నో,నో, ఎన్ని చేసినా నిద్ర పట్ట లేదు. ఆ నిద్రకోసమే ఇండియా వచ్చినాను. మీ ఇండియాలో నిద్ర కోటో మంత్రం చెవుతారట నిజమేనా! నాకు నిద్ర వచ్చే మార్గం చూడు బాయ్ పుణ్యం ఉంటుంది" అడిగింది వృద్ధవారి.

"అయ్యయ్యో! నీకెంత అన్యాయం జరిగిపోయింది. ఆ యోహోహా నీకెంతో అన్యాయం చేశాడు. ఈ లోకంలో ఇంత మందిదుష్టులు దుర్మార్గులు, మోసగాళ్లూ చెలామణి అవుతుంటే దేవుడు వాళ్ళనేమీ అనడు. వాళ్ళు హాయిగా గుర్రుపెట్టి నిద్రపోతున్నారు. ఏ పాపం ఎరుగని నీకా నిద్ర రాకుండాచేశాడు. నాన్సెన్స్. భయపడకు నీ జబ్బు ఇండియాలో తప్పక వదుమవుతుంది" సానుభూతిచూపాడు చలం.

"నో, నో, మై బాయ్. ఈ జన్మలో నాకు నిద్రపడబడుతుందనే ఆశ కూడ లేదు." నిట్టూర్పు విడుస్తూ అంది వృద్ధవారి.

"డోన్ట్‌వర్రీ! మై గ్రేట్ మాడమ్. మీ జబ్బు తప్పకుండా వదుమవుతుంది. మా అత్తయ్యకు కూడా ఇలాంటి నిద్ర పట్టని జబ్బే వచ్చింది. ఆమెకు పూర్తిగా వదుమయింది"ప్రోత్సాహకరంగా అన్నాడు చలం.

"వాట్ ఈజ్ ఇట్. హోప్ హోప్ టెల్ మీ దా రిమెడీ మై బాయ్. వాట్ ఈజ్ దట్ మెడిసన్"చేతులు పట్టుకొని ఆత్రంగా అడిగింది వృద్ధవారి.

"మందు కాదు మదర్ ప్రేయర్ ప్రేయర్‌కుమించినమందులేదు ప్రేయర్‌కు మించిన పవర్ లేదు. ప్రేయర్‌తో వర్యతాన్ని కూడా పడగొట్టవచ్చు" అన్నాడు చలం.

"అమె వద్ద ఏమైనా మూవర్ న్యాచురల్ పవర్ ఉందా మైడియర్ బాయ్" అడిగింది వృద్ధవారి.

ఇంతలో ఒ అమెరికన్ డాక్టర్ కౌంటర్ వద్దకు ప్రవేశించాడు. అతడు వరల్డ్‌హెల్త్ అసోసియేషన్ ద్వారా ఇండియాలో టూర్ చేస్తున్నాడు. అంటు రోగాల వర్వే చేస్తున్నాడు. అతని చేతిలో ఒక బాక్సు ఉంది.

"గుడ్ మార్నింగ్ డాక్టర్!"విష్ చేశాడు చలం.

"మార్నింగ్) ఒ వదిరూపాయలు ఇవ్వగలరా ?" అడిగాడు. డాక్టర్.

'వై నాట్' అంటూ చలం పోచర్ మీద నంతకం పెట్టించుకొని డబ్బిచ్చాడు. డాక్టరు తీసుకొని బయటకు వెళ్ళిపోయాడు.

"ఈయనెవరు" అనుమానంగా అడిగింది వృద్ధవారి.

"వరల్డ్ హెల్త్ అసోసియేషన్. మీ అమెరికా నుండే వచ్చారు. అంటు రోగాల సర్వే జరుపుతున్నారు. అదిగో ఆ చేతిలో బాక్సు ఉంది చూశారా అంటు రోగాల కీటకాల్ని అందులో భద్రంగా దాచి మీ అమెరికా తీసుకుపోతున్నాడు" వ్యంగంగా అన్నాడు చలం.

మీ ఇండియన్స్‌కు బొత్తిగా బుద్ధి లేదు. ఆయుర్వేద వైద్యాన్ని ఉద్ధరించుకోరు డమ్మీగాడ్, డమ్మీగాడ్ అంటూ మాఫారిన్ డాక్టరు వెంట పడతారు. లక్షలు లక్షలు ఖర్చు పెడతారు. మీరు వట్టి ఫూల్స్. ఈ డాక్టర్లు ఉన్నారెందుకు. ఒట్టి దండుగు. ఆర్డినరీ అమెరికన్ సిటిజన్‌కు నిద్ర పట్టే మార్గం చెప్పలేకపోయారు. ఇక్కడ మీ దేశంలో బెగ్గర్స్‌సైతం పోయిగా నిద్ర పోతారు. వాకీడాక్టర్లుకో ఫెయిత్ లేదు. నాకు మీ అత్తయ్యలో మంచినమ్మకం కుదిరింది. నన్ను తీసుకుపోయి మీ అత్తయ్యకు అప్పగించు. నేను ఈ రోజే అమెరికా కాకు వ్రాసి మంచి టెలివిజన్ ప్రోగ్రామ్ గ్రాంటు చేయిస్తాను. ఆ గ్రేట్ లేడికి అమెరికాలో ఎంత పేరొస్తుందనుకున్నావ్. అమె అవసరం అమెరికాకు ఎంతైనా ఉంది. అంతా అమెకు భక్తులై పోతారు" ఉత్సాహంగా అడిగింది వృద్ధవారి.

అమె చెవుతూ ఉంటే చలం కళ్ళవెంబడి నీళ్ళు తిరిగాయి.

వాట్ హ్యాపెండ్ మై బాయ్. నీకు బాధ కలిగించానా ఎక్స్‌క్యూజ్‌మీ మై బాయ్"అంది వృద్ధవారి.

"నో, నో, మా అత్తయ్య గుర్తొచ్చింది. అమె చనిపోయి రెండేళ్ళయింది" విచారంగా అన్నాడు చలం.

"ఐయామ్ వెరీసారీ మై బాయ్. మీ అత్తయ్య ఆత్మకు శాంతి కలుగు గాక. మే హార్ సోల్ బి రెస్ట్ ఇన్ పీస్"అంటూ టాప్సీ స్టాండు పైపుకు నడిచింది వృద్ధవారి.

రణగొణలు

[5వ పేజీ తరువాయి]

చూస్తే, కొద్దికాలంలో, అంటే అర్థశతాబ్దంలో మానవాళి చవిటిదై పోయిందేమో నవి అంటున్నారు.

అందువల్ల, చప్పుళ్ళ బారినుండి రక్షించుకోవడం అత్యవసరమని గ్రహించడం జరుగుతోంది. కొన్ని దేశాలలో చట్టాలు కూడా తయారవుతున్నాయి. 1971 లో అమెరికాలో అమలులోకివచ్చిన చట్టం ప్రకారం, ఏవ్యక్తీ కూడా ఎనిమిదిగంటలలో 90 డిబిల మించిన రోదకు గురి కాకూడదు. హారు తక్కువ ఉండేలాగ విమానాలు తయారు చేయడం ఆ పరిశ్రమ కొక విధానమైంది. అట్లాగే, ఇళ్లు, ఇతర భవనాలలో రోదను పీల్చివేసే రీతిగి నిర్మించ వలసిన ఆవశ్యకత గుర్తించడం జరిగింది. హారాలు గాని, యంత్రాలుగని, ఇంజన్లుగాని, పరికరాలు గాని, ఇతర సాధన సామాగ్రిగాని, వియమిత మైన రోదకంటే ఎక్కువచేస్తే, అసామాగ్రి ఉత్పత్తిదారులకు కటినంగా జుల్మానా వేయడానికి, కారాగారశిక్ష విధించడానికి చట్టం అమెరికాలో అమలులోకి వచ్చింది.

మన దేశంలో కూడా దీని ప్రాధాన్యాన్ని గుర్తించడం మొదలైంది. నేవలో ఫిజికల్ లాబరెటరీకి చెందిన డాక్టర్ పాంచాలి, అన్ని రకాల 'అనవసరపు' ధ్వనులూ రోదయైన నిర్వచించాడు. అంటే, మనకు ఆక్కర్లేనప్పుడు, పొరుగింటిలోనుంచి వినవచ్చేసంగీతం కూడా, అది సినీమా పాట అయినా, కర్నాటక సంగీతమైనా, వాద్యమైనా — ఎటువంటి లయ, తాళ, రాగయుక్తమైన థైనా — అది అనవసరమైనదే కావడంచేత, రోద అవుతోంది. కాని దాన్ని హృదయంగమ సంగీతంగా భావించడం జరగదు. అందువల్ల అటువంటి సంగీతం కూడా అనకారం చేయక మానకదని గ్రహించవలసి ఉంది. రేడియో గట్టిగాపెట్టి వినిపించడం, అది ఇష్టంలేని పొరుగువాని మీద న్లోసాయిజన్ ప్రయోగించి నట్లేనని విజ్ఞానవేత్తల అభిప్రాయం. డాక్టర్ పాంచాలి, ఆయన సహచరులూ చేసిన పరిశోధనలు బట్టి చూస్తే, ఢిల్లీ, బొంబాయివంటి నగరాలలో కొన్ని ప్రాంతాలు 90 ఎబిల కంటే ఎక్కువ రణగొణలు చేస్తున్నట్లు తెలిసింది. అయితే, మన నగరాలలోని ఇతర ప్రాంతాలు కూడా ఎక్కువ రోది ఉత్పత్తి చేయడంలోనం పాటి పదురూరడటం కూడా కనిపించింది.

భారతదేశం ప్రధానంగా వ్యవసాయక దేశం కావడంచేత, ప్రజాబాహుళ్యం ఎక్కువగా పల్లెటూళ్లలోనే ఉండటంచేత, రణగొణలవల్ల జరుగుతున్నప్రమాదం ఊసేలే కొద్ది పట్టణాలలో పరిమితమై ఉంది. నగరవాసులకే పరిమితమై ఉంది. మామిడి ప్రమాణం సంవర్గమైనాలో ఉన్నట్లే, పట్టణాలలో అది ఎక్కువ అవుతున్న రేటు కూడా ఆమాణంలోనే జరిగే ప్రమాదం కనిపిస్తోంది. మితిమీరి రణగొణ ధ్వనులు ఉత్పత్తి కాకుండా నియంత్రణం చేయడం అగత్యం కూడా అవుతోంది. అందువల్ల డాక్టర్ పాంచాలి చెప్పినట్లు, రణగొణలవల్ల కలిగే శారీరక, మానసిక నివమ పరిణామాలు జరగకుండా మన జాతిని కాపాడుకోవడంలో నీవరపాటు ఎంతమాత్రం పనికిరాదు.

స్వీకారం

ఆలమక్ అజ్జిమ్

(పాంథిక నాటిక !

పుటలు 78 వెల రు 2—

రచయిత టి. వి. సూరి

ప్రతులకు శ్రీ నుశీల ప్రచురణలు 120, సిలయంపేట్ పోస్టు ఆఫీసు మద్రాసు—21

అతిమానస ఉషోదయము

పుటలు 240 వెల రు—2—50

ప్రకాశకులు శ్రీ అరవింద సొసైటి, తెనాలి.

2, శ్రద్ధ, శ్రీ అరవిందాశ్రమము, పుదుచ్చేరి—2

జంతుశాస్త్రము

పుటలు: 324 వెల: 4—50

అనువాదం: పువ్వల లక్ష్మణరావు

ప్రచురణ: ప్రగతి ప్రచురణాలయం మాస్కో.

దొరకుచోటు:విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ ఏలూరురోడ్, విజయవాడ—2

స్నేహదీపిక

పుటలు: 39 వెల: తెలియదు.

ప్రతులకు: కలంస్నేహసమాజ్ బ్రాహ్మణవీధి, విజయవాడ—1

రక్తమువలన శరీరమునకులాభమేమి

5వ పేజీతరువాయి

కావి, ఏ గ్రూపుకు చెందినదీ తెలిసికొంటే చాలా అవసరము. రక్తము దొంకుటకు రక్త బాంకులలో, వివిధ రకములైన రక్తములు, నలచేయబడి, ఉండును. నిమ్మట్రోను కలిపి, ఫ్రిజిడేర్‌లో 40 ఉష్ణమునకు రక్తము నిలవ చేసిన ఒక వెంవరకూ పాడవదు. కాని ఎక్కువకాలం నిలవఉండదు.

రక్తం, నమూద్ర జలంవలాదికి ఉప్పునా ఉంటుంది. రక్తితర అవయవాలను కూడా కలిగి ఉంటుంది. ఉదాహరణకు ఆయోడిన్, సల్ఫరు, ఇనుము సోడియము మొదలగునవి. రక్తంలో కలిగిన స్థితిలో ప్రాణవాయువును, నత్రజనిని కలిగి ఉంటుంది. నత్రజని మాత్రం, అస్థిరత కలిగి, హిలియము వాయువుచే స్థానభ్రంశం చెందబడుతూ ఉంటుంది. సముద్ర గర్భంలోకి పోయే, పనికులు ఈ వాయువులను, ఉపరితలాన్నుండి, సరఫరా చేస్తుంటారు. లేకపోతే లోతైన ఆ జల వాతావరణంలో పీడనానికి గురి అయి, వారి ఎముకలు ఒంగిపోయి వ్యాధికి గురిఅవుతారు. అలాగే అధిక శాతం నత్రజని, రక్తంలోఉంటే ఎత్తు ప్రదేశాలలో, అధిక ఒత్తిడి వాతావరణానికి గురై ఎముకలు,ఒంగి పోతాయి. నీటిలో దిగిన వారిపై అకస్మాత్తుగాఒత్తిడి ఒక్కసారిగా కలుగ చేస్తే, రక్తంలో కలిగిన నత్రజని, విడుదల చేయబడుతుంది. ఇది శరీరంలోని, రక్తనాళములలో బుడగలను తయారు చేస్తుంది. అప్పుడు పిరలలో ధమనులలో అధిక బాధ కలుగచేస్తూ, మార్పులను కలుగ చేస్తుంది.

ఎవరో అమ్లముల కూర్చే ప్రోటీనులనే హీనంపర్చులు. ఈ క్రమబద్ధమైన నమూర్పులు ఏ పొరబాటు, హార్పు కలిగినా, ఎవరో అమ్లములు, స్థానభ్రంశం జరిగిన మృత్యువు సంభవిస్తుంది. ఇది జన్యుశాస్త్రవేత్తల నిర్ధారింప జడిన నిజం.

అందుకే, "ఆరోగ్యం కా", మృత్యువుగాని, రెండు ఎవరో అమ్లముల మధ్యనున్న మన్నిత మైన క్రమబద్ధమైన దారంవంటి మాత్ర బంధ సంబంధమే అని, వైద్యరంగంలో అం గారు.

గ్రహస్థితి

కుజుడు — మేషంలో, శని కేతువులు— ధనుస్సులో, గురు శుక్రులు — మకరంలో చంద్రుడు — సింహకన్య తులా వృశ్చిక రాసులలో.

ఈ వారము చేరు శనగవన్ను మానె ధరలు తగ్గుతవి.

తారాబలం-చంద్రబలం

డిసెంబరు 16వ తేదీ మొదలు, డిసెంబరు 22వ తేదీ వరకు

మేషం

అశ్వని, భరణి, కృత్తి 1పా

ఈ వారము బుధ శని కేతువులు అనుకూలురు. మీ ఆర్థిక విషయాలు ఒకరోజు వున్న అనుకూల పరిస్థితులు మరొక రోజుకు వుండవు. కొంచెం జాగ్రత్తగా వర్తుబాటు చేసుకుంటూ పోవాలి. చేసేవృత్తులలో పూపిరి సలుపని పరిస్థితులుంటాయి. ఎంతో శ్రమ పడవలసి వస్తుంది. మధ్యమధ్య మనస్సు అనేక తలపులు తిరుగుతూ వుంటుంది. కుటుంబ సంబంధించిన విషయాలలో ఏదో రటపలో కొంత అశాంతికి కారణమవుతుంది. అదాయ మెంత వచ్చినా ఖర్చును సమర్థించు కొనటం శ్రమగా తోస్తుంది. ఉద్యోగులు శ్రమ శిక్షణతో ప్రవర్తించవలసివుంటుంది. కుటుంబంలో ఆరోగ్యాలు కూడా జాగ్రత్తగా చూచుకోవాలి. ప్రయాలు ఎక్కువగా లాభించవు. ప్రొమోషన్ లాభించదు.

వృషభం

(కృత్తిక 2 3 4 పా రోహిణి మృగశిర 1 2 పా)

ఈ వారము గురుశుక్రులు అనుకూలురు. ఈవారము మీ కార్యక్రమాలన్నీ కొంచెం శ్రమగానే తోస్తవి. కాని ఫలితం విదానంతో ఫలిస్తుంది. బంధు మిత్రుల బాధ్యతలు కొంచెం జాగ్రత్తగా స్వయం పరించు కుంటూ పోవాలి. అయినవారితో తగదాలు రాకుండా కూడా చూచుకోవాలి. వృత్తి వుద్యోగాల్లో ఆదాయాలు బాగానే వుంటవి. కుటుంబంలో ఆరోగ్యపరిస్థితులు జాగ్రత్తగా చూచుకోవాలి. కొంత మనం లోపిస్తుంది. స్త్రీలతో వివాదాలకు దిగకండి. సంఘంలో పలుకుబడి గౌరవ మర్యాదలు బాగానే వుంటవి. రాజకీయ కార్యక్రమటల్లో పాల్గొంటారు. లాభ ప్రయాణాలుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మిథునం

మృగశిర 3 4 పా ఆర్ద్ర పునర్వసు 1 2 3 పా

ఈ వారము బుధ శుక్ర కుజులు అనుకూలురు. విట వృత్తి వుద్యోగ వ్యవహారాలు గత వారాలకంటే కొంతమెరుగ్గా వుండొచ్చు. తలచిన పనులు విదానంతో నెరవేరుతవి. సంఘంలో పలుకుబడి గౌరవం కొద్దికొద్దిగా పెరుగుతుంది. ఆదాయాలు కొంచెం మెరుగ్గా వుంటవి. కాని ఖర్చు కూడా బాగా పెరుగుతుంది. పై అధికార వర్గంతో ఉద్యోగులు జాగ్రత్తగా ప్రవర్తించవలసివుంటుంది. విసుగుదల ప్రయాణాలుంటవి. పరులకు ఎట్టి హామీ లుండొద్దు. ప్రమాదా లొస్తవి. మనస్సు బాగ కుదుట పరచుకొనండి. మధ్య మధ్య కుటుంబ సంబంధమైన సాధక బాధకాలు ఏదో రటపనంలో కొంత అశాంతికి కారణమవుతుంది. ఒర్పుపట్టి వ్యవహరించాలి.తగాదా వ్యవహారాలకు దూరంగా వుంటూ వుండాలి. స్పెక్యులేషన్ సామాన్యం.

కర్కాటకం

(పునర్వసు 4 పా పుష్యమి ఆశ్లేష)

ఈ వారము గురు బుధ రవి రాహువులు అనుకూలురు. ఏలోపంలేని సమయం. తలచిన పనులన్నీ నెమ్మదిగా సాగిపోతూ వుంటవి. సంఘంలో మాట మంచి మర్యాద మన్ననలు బాగానేవుంటవి. రాజకీయ కళాసాహిత్య రంగాల్లోమీ ఆశయాలనుతగిన అవకాశాలు,గౌరవ సన్మానాలు లభిస్తవి. చుట్ట పక్కాలతో సుఖంగా కాలక్షేపం చేయగలుగుతారు. వ్యాపారఉద్యోగాదులలో క్రమాభివృద్ధి సాధించి ఆదాయాలు బాగా సంపాదించగలుగుతారు. భూగృహ లాభములుంటాయి. ప్రయాణాలు లాభదాయకమవుతవి. దైవ కార్యాలకు దాన ధర్మాలకు విశేషంగా ఖర్చు పెడతారు. లాభ ప్రయాణాలుంటవి. స్పెక్యులేషన్‌లాభిస్తుంది.

సింహం

(మఘ పుబ్బఉత్తర 1 పా)

ఈ వారము బుధ శని కేతువులు అనుకూలురు. ఈ వారము మీకు ప్రతి విషయంలోనూ పోటి కనిపిస్తుంది. శ్రమ కూడా బాగా పెరుగుతుంది. అయిన వారు కూడా విరోధులవలె వ్యవహరిస్తారు కాని మీకు న్యాయతగాని ప్రవాదాలు గాని ఏమీ వుండవు. వ్యాపార ఉద్యోగ కార్యక్రమాలు కొంచెం మందంగా నడుస్తవి. కుటుంబంలోఆరోగ్యాలు కూడా అంతంత మాత్రంగానేవుంటవి. శ్రమతోకూడిన ప్రయాణాలు చికాకును కలిగిస్తవి. అదాయం లంచిసి ఖర్చు ఋణాలు చేయటం మధ్య మధ్య కొంత అశాంతి విస్తుంది. కొంతకాలం వరకు ఒర్పు పట్టండి. తగాదాలకు దూరంగా వుండండి. స్పెక్యులేషన్ లాభించదు.

కన్య

ఉత్తర 2 3 4 పా హస్త చిత్త 12పా

ఈ వారము గురు శుక్ర శనులు అనుకూలురు. మీ వృత్తి ఉద్యోగాలుల్లోపనివరలతోఅభి ప్రాయ భేదాలున్నా ఆర్థికంగ అనుకూలత లభిస్తుంది. మీకార్యక్రమాలకు ఎన్ని ఆటంకాలొస్తున్నా చివరకు నెరవేరుతూ వుంటవి. చెయ్యు వృత్తులలో పూపిరి సలుపని వుంటవి. సంఘంలో మాటమంచి బాగానే వుంటవి. వ్యాపారిల్లో ప్రోత్సాహం బాగానే వుంటుంది. ఆదాయాలు కూడా బాగానే సరిస్థితులుపుంటవి. రాజకీయ, సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. గవర్నరాలు బాగా వుంటవి. మంచి స్నేహ సహాయాలు లభిస్తవి. ఆరోగ్య పరిస్థితులు కూడా బాగానే వుంటవి. బంధు మిత్రుల సమావేశాలతో శుభవంతో కార్యాలతో సుఖంగా కాల క్షేపం చేయగలరు లాభ ప్రయాణాలు చేస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

తుల

చిత్త 3, 4 పా స్వాతి, విశాఖ 1 2 3 పా

ఈ వారము బుధ శుక్ర రాహువులు అనుకూలురు. ఈవారము మీ పరిస్థితులు కొంత వరకు అనుకూలించి కొంచెం ఫలప్రదమవుతవి. మంచి స్నేహ సహాయాలు లభిస్తాయి. ఆరోగ్య ఆర్థిక పరిస్థితులు కూడా కొంత మెరుగ్గా వుంటవి. వృత్తి వ్యాపారాల్లో గాని, కోర్టు వ్యవహారాలలో గాని ఏర్పడిన అవిశ్చిత పరిస్థితిలోంగి మీ లోచనలకు తగిన పూర్ణ మనస మముందుకు పోగలమన్న ధైర్యం లభిస్తుంది. ఉద్యోగులు ప్రకమ శిక్షణలో వ్యవహరించవలసి వుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో ఆదాయాలు కొంత మెరుగుగ వుంటవి. ఆదుకునే వారు వచ్చి సహాయాలు కూడా చేస్తారు. లాభ ప్రయాణాలుంటవి. స్పెక్యులేషన్ సామాన్యం.

వృశ్చికం

(విశాఖ 4 పా అనూరాధ జ్యేష్ఠ)

ఈవారము శుక్ర కుజులు మాత్రం అనుకటలురు. ఈ వారం స్థిమితం చాలా తక్కువగా వుంటుంది. ఏదో చేద్దామని అభిలాష పడుతూ వుంటారు. నిరంతరం ఏదో ఆలోచనలు చేస్తూ మనస్సునుపాడు చేసుకొనకండి. సరిగా నిద్ర పట్టదు. స్థిమితం చిక్కదు. సటతన ప్రయత్నాలు చేసే వర్గ ప్రయాసలు పడకండి. కావి క్షణం తీరిక లేవి పరుల కార్యక్రమాలుంటూ వుంటవి. మాటలలో కూడా తటడబాటు వుంటూ వుంటుంది. రాజోయి పరిణామాలు గుర్తించి మరీ ముందుకు అడుగువేయండి. వ్యాపారస్తులు బాగస్తులతో పేసీలకు దిగకుండా మంచిగా పోతూవుండాలి. మాటల పొదుపుట్లు ఒక్కొక్కప్పుడు ఆర్థిక రోపాన్ని కలిగిస్తాయి. జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆదాయం మించిఖర్చు వల్ల చికాకువుంటూ వుంటుంది. ప్రయాలు లాంచవు. స్పెక్యులేషన్ లాభించదు.

ధనుస్సు

మూల పూర్వాషాడ ఉత్తరాషాడ 1పా

ఈ వారము గురు శుక్రులు మాత్రం అనుకూలురు. మీ మాటల తేడరింపులకు శత్రువులు లొంగిపోతారని మరి త్రిప్రంగా మాట్లాడకండి చేసేపనులలోనూ వృత్తులలోనూ ఉద్యోగ వ్యవహారలోనూ ఉత్సాహకరమైన వాతావరణం వుంటుంది. స్త్రీలతో ప్రసంగాల సందర్భంలో జాగ్రత్తగా వ్యవహరిస్తూ వుండాలి. ఆర్థిక వ్యవహారాలలో తికమకలు వ్యయాధిక్యతవున్నా చివరకు కొంత వరకు సర్దుబాటు చేసుకొన గలుగుతారు. ప్రయత్నించి సాధించలేని దేమీలేదు. కావి పరుల మాటలను నమ్మి వ్యవహరించకండి. మోసపడతారు. మాటల లొందరలవల్ల కూడా వచ్చ